ప్రజాశక్తి

శనివారం 27 జనవరి 2024 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

సచివాలయాలతో క్షేత్రస్థాయికి పరిపాలన

- పంట నష్టం పరిహారంపై ప్రభుత్వానికి నివేదికలు
- గణతంత్ర దినోత్సవాల్లో గుంటూరు, పల్నాడు జిల్లాల కలెక్టర్లు



గుంటూరులో జెండా వందనం చేస్తున్న కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, జెసి తదితరులు

4లో 5లో



నరసరావుపేటలో జెండా వందనం చేస్తున్న కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎస్పీ రవిశంకర్‌రెడ్డి తదితరులు



3లో

గుంటూరు సభలో మాట్లాడుతున్న కె.సుబ్బరావమ్మ

అంగన్‌వాడీల పోరాటం స్ఫూర్తిదాయకం

భారీగా మున్సిపల్ కమిషనర్ల బదిలీ

2వ పేజీ



గుంటూరులో ప్రదర్శన



నరసరావుపేటలో ప్రదర్శన

మోడీ ప్రభుత్వం నవయవంచన

- వ్యవసాయాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పే కుట్రలను తిప్పికొట్టాలి - రైతు, కార్మిక సంఘాల పిలుపు
- గుంటూరు, నరసరావుపేట, తాడేపల్లి రూరల్ గ్రామాల్లో రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వాహనాలతో భారీ ప్రదర్శనలు - రాజ్యాంగ పరిరక్షణకు ప్రతిజ్ఞ

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

ఢిల్లీలో రైతు ఉద్యమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, దొడ్డిదారిన చట్టాలు అమలు చేయాలని ప్రయత్నిస్తూ నవయవంచనకు పూనుకుందని రైతు, కార్మిక, ప్రజా సంఘాల నాయకులు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా రైతు సంఘాల సమన్వయ సమితి, కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక బ్రహ్మానందరెడ్డి స్టేడియం నుండి చుట్టుగుంట సెంటర్ వరకూ భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి ప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిన్నాటవర్, మార్కెట్, జిటి రోడ్డు మీదుగా చుట్టుగుంట వరకూ జాతీయ జెండా, ప్రజా సంఘాల జెండాలతో ర్యాలీ నిర్వహించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజ్యాంగంలో



కుంచనపల్లి ప్రాతూరు క్రాస్ రోడ్డు వద్ద వాహన ర్యాలీని ఉద్దేశించి ఎం.సూర్యనారాయణ

పొందపరిచిన లౌకిక, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరుతూ ప్రతిజ్ఞ చేశారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో వినుకొండ రోడ్డులోని సిఐటియు కార్యాలయం వద్ద నుండి ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలతో ప్రదర్శన చేశారు. మల్లమ్మ సెంటర్ మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు ప్రదర్శన సాగింది. ప్రదర్శన ప్రారంభానికి ముందు సిఐటియు కార్యాలయం

2లో

భారీగా మునిసిపల్ కమిషనర్ల బదిలీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కమిషనర్లకు బదిలీ చేస్తూ ప్రభుత్వం

శుక్రవారం ఉత్తర్వులుజారీ చేసింది. గుంటూరు నగరపాలక సంస్థలో అదనపు, డిప్యూటీ కమిషనర్లు బదిలీ అయ్యారు. అదనపు కమిషనర్ కే లక్ష్మీ శివ జ్యోతి ని రెవెన్యూశాఖకుపంపారు. ఆమె స్థానంలో కర్నూల్ కార్పొరేషన్ లో అదనపు కమిషనర్ గా పనిచేస్తున్న పివి రామలింగేశ్వర్‌ను నియమించారు. డిప్యూటీ కమిషనర్ బి. శ్రీనివాసరావును రాష్ట్ర కార్యాలయానికి అసిస్టెంట్ డైరక్టరుగా బదిలీ చేశారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ గా పనిచేస్తున్న డి. వెంకటలక్ష్మి గుంటూరుకు బదిలీ చేశారు. పిడుగురాళ్ల మునిసిపల్ కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లును గూడూరుకు బదిలీ చేశారు. పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న బి.ఎస్.గిరిని పిడుగురాళ్ల కమిషనర్‌గా నియమించారు. మంగళగిరి,తాడేపల్లి కార్పొరేషన్ అదనపు కమిషనర్ హేమమాలిని నూజివీడుకు, నర్సరావుపేట కమిషనర్ ఎం.రామ్మోహన్‌ను నందిగామకు, ధర్మవరం కమిషనర్ బి.శేషన్నను తెనాలికి, తెనాలిలో ఉన్న ఎం.జస్వంతరావును ఒంగోలుకు, కర్నూలు అదనపు కమిషనర్ ఎస్‌వి శివారెడ్డిని వినుకొండకు, రాజమండ్రి కార్పొరేషన్ డిప్యూటీకమిషనర్ జి.సాంబశివరావును పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ కార్యదర్శిగా బదిలీ చేశారు.

ఎమ్మెల్యే టిక్కెట్ కోసం అరవిందబాబు ఆరోపణలు

గతంలోనూ విమర్శించి అబాసుపాలు : ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఇప్పటికే అభద్రతా భావంలో ఉన్న టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఎమ్మెల్యే టిక్కెట్ కోసం తనపై ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. అబద్ధాన్ని ఎన్నిసార్లు చెప్పినా నిజం కాదని, గతంలోనూ ఆరోపణలు చేసి సాక్ష్యాలు చూపకుండా అబాసుపాలయ్యారని అన్నారు. వెన్నా బాలకోటిరెడ్డి హత్యకు, వైసిపికి సంబంధం లేదని ఆయన కుటుంబీకులే చెప్పారని అన్నారు. షేక్ ఇబ్రహీంను హత్య కేసులో నిందితులపై కేసు నమోదు చేయించామని, శిక్ష పడేలా చూస్తామని చెప్పారు. 20 ఏళ్లుగా తాగునీరు లేక ఇబ్బంది పడుతున్న ఎస్ఆర్‌కెటి కాలనీవాసులకు కుళాయిల ద్వారా నీరిచ్చిన ఘటన వైసిపి ప్రభుత్వానిదని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా, నాయకులు పి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అభివృద్ధిని చూసి ఓర్వలేక ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తున్నారని, ఇది సమంజసం కాదని అన్నారు. సమావేశంలో నాయకులు జాన్, శ్రీనివాస్‌రెడ్డి, పి.రవీంద్ర పాల్గొన్నారు.

కృష్ణవేణిలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



నరసరావుపేట పట్టణంలోని కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. జాతీయ జెండాను కళాశాల డైరెక్టర్ కె.నాసరయ్య ఆవిష్కరించి మాట్లాడారు. ప్రతి విద్యార్థి దేశభక్తిని కలిగి ఉండాలన్నారు. చదువులో ప్రతిభ చూపించిన, క్రీడల్లో రాణిస్తున్న, స్పెషల్ డ్రైవ్‌లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు. కె.వీరరా ఘవులు, టి.సురేఖ, ఎమ్మార్కే సతీష్‌బాబు, పీడీ ఈదర ఆదిబాబు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కెబి రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్లో

కెబి రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్లో గణతంత్ర దినోత్సవం నిర్వహించగా పతాకాన్ని స్కూల్ డైరెక్టర్ కె.నాసరయ్య ఆవిష్కరించారు. నాతాని వెంకటేశ్వర్లు, స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.మల్లేశ్వరిపాల్గొన్నారు.



నరసరావుపేట సభలో మాట్లాడుతున్న వి.కృష్ణయ్య



నరసరావుపేటలో వాహన ర్యాలీ



తాడేపల్లి మండలంలో బైక్ ర్యాలీ

మోడీ ప్రభుత్వం నవయవంచన

మొదటి పేజీ తరువాయి



గుంటూరులో ప్రతిజ్ఞ చేస్తున్న వివిధ సంఘాల నాయకులు

వద్ద గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య ఆయా సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు.

గుంటూరు చుట్టుగుంట సెంటర్‌లో సభకు ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్ అధ్యక్షత వహించగా నరసనావుపేటలో ఆర్‌డిఓ కార్యాలయం వద్ద సభకు రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు అధ్యక్షత వహించారు. ఆయా సభల్లో కె.వి.వి.ప్రసాద్, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ చట్టాల రద్దు సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. రైతు ఉద్యమంలో చనిపోయిన వారి కుటుంబాలకు న్యాయం జరగలేదని, రైతులను జీపుతో తొక్కించి చంపిన కేంద్ర మంత్రి కుమారుడిపై చర్యలు తీసుకోకపోవడంతో దేశంలో చట్టాలు బతికే ఉన్నాయా? అనే అనుమానం ప్రజలకు కలుగుతోందని అన్నారు. పైగా రద్దు చేసిన నల్ల చట్టాలనే దొడ్డి దారిన వివిధ రూపాల్లో అమలు చేయటానికి పార్లమెంట్‌లో పలు బిల్లులు ఆమోదిస్తోందని విమర్శించారు. వ్యవసాయ, పారిశ్రామిక, రవాణా ఖనిజ సకల సంపదలను అంబానీ, అదాని తదితర కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందన్నారు. అందుకు అడ్డుగా ఉన్న చట్టాలను అడ్డగోలుగా మారుస్తుందని, ప్రశ్నించిన వారిపై కేసులు, వేధింపులు సాగిస్తుందన్నారు. ప్రజాతంత్ర హక్కులను, రాష్ట్రాలు హక్కులను హరిస్తుందని, రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తుందన్నారు. దేశంలో 70 కోట్ల మంది ప్రజలు వ్యవసాయ రంగంపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి బతుకుతున్నారని, వ్యవసాయ నల్ల చట్టాలు అమలైతే రైతులు తమ భూములను కోల్పోయి. సొంత పొలాల్లోనే కూలీలుగా మారతారని చెప్పారు.

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ మోడీ పాలనలో అదానీ, అంబానీలు ప్రపంచ కుబేరుల జాబితాలో చేరగా పేద రైతులు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత కార్మికులు అప్పులు పాలై సుమారు లక్షా 50 వేల మంది ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. పోరాటాల ఫలితంగా పేదలకు పంపిణీ చేసిన భూములను తిరిగి కార్పొరేట్లకు అప్పగించేందుకు భూ హక్కుల చట్టాల్లో మార్పులు చేస్తుందని విమర్శించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ, ఎఐటియుసి రాష్ట్ర గౌరవాధ్యక్షులు వి.రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ కార్మికులు హక్కులు హరించే విధంగా నాలుగు లేబర్ కోడులు తీసుకువచ్చి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి కార్మికులను రోడ్డు మీద పడేశారన్నారు.విశాఖ ఉక్కు, రైల్వే, ఎల్‌ఐసి లాంటి ఆదాయం వచ్చే ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తున్నారన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని, కడప ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించాలన్నారు. విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించి, స్మార్ట్ మీటర్ల బిగింపు నిలుపుదల చేయాలన్నారు. తెలుగు రైతు సంఘం జిల్లా నాయకులు కళ్లం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ భూ హక్కుల చట్టం 22 ఉపసంహరించుకోవాలన్నారు. పోలవరం ప్రాజెక్టుకు నిధులు నిర్వాసితులకు పూర్తి, నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. కరువు, తుఫాను నష్టపరిహారం, ఇన్పుట్ సబ్సిడీలను వెంటనే ఇవ్వాలన్నారు. అందరికీ పంటల బీమా కల్పించాలన్నారు. స్వామినాథన్ కమిషనర్ సిఫార్సుల ప్రకారం మద్దతుల చట్టం చేయాలని కోరారు. కౌలు రైతులకు నష్టపరిహారాలు, బీమా సౌకర్యం ఇవ్వాలన్నారు.కార్యక్రమంలో కిసాన్ ఫెడరేషన్ నాయకులు కె.శ్రీధర్‌రావు, ఏరువాక రైతు కూలీ సంఘం నాయకులు పి.కోటేశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసరావు , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఇ.అప్పారావు, భారత్ బచావో నాయకులు నవజ్యోతి, సీనియర్ వ్యవసాయ రిటైర్డ్ శాస్త్రవేత్త ఎన్.వేణుగోపాలరావు, కార్మిక సంఘ నాయకులు హనుమంతరావు, అరుణ్ కుమార్, కె.శ్రీనివాస్, బి.ముత్యాలరావు, రైతు సంఘం నాయకులు కె.రంగారెడ్డి, డాక్టర్ కొల్లా రాజ్‌మోహన్‌రావు, నళినీకాంత్, మాల్యాద్రి పాల్గొన్నారు.

నరసరావుపేట సభలో సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, టిడిపి నరసరావుపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.రామారావు మాట్లాడారు. కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టకపోతే రానున్న రోజుల్లో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో పడిపోయే ప్రమాదం, ఆహార సంక్షోభం ఏర్పడుతుందని చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు షేక్ సిలార్ మసూద్, సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.హనుమంత్ రెడ్డి, ఎస్.ఆంజనేయ నాయక్, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి, సిపిఎం నాయకులు ఎమ్‌డి హుస్సేన్, రబ్బాని, పిడిఎం నాయకులు వై.వెంకటేశ్వరరావు, ఎన్.రామారావు, ఎఐటియుసి నాయకులు కె.రాంబాబు, వి.వెంకట్, యు.రంగయ్య, రాజు, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు కె.సాయికుమార్, ఆంజనేయరాజు, వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కుంచనపల్లి ప్రాతూరు క్రాస్ రోడ్డు వద్ద ట్రాక్టర్, బైక్ ర్యాలీని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సూర్యనారాయణ ఎఐకెఎస్ జెండాను ఊపి ప్రారంభించారు. ప్రదర్శనలో కార్మికులు, రైతులు తమ వాహనాలకు ఎఐకెఎస్, సిఐటియు, ఎఐటియుసి జెండాలు కట్టుకొని పాల్గొన్నారు. కుంచనపల్లి, ప్రాతూరు, గుండిమెడ, చిర్రావూరు, మెల్లెంపూడి, ఇప్పటం వడ్డేశ్వరం, కొలనుకొండ, తాడేపల్లి తదితర గ్రామాల్లో ట్రాక్టర్, బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎం.సూర్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వంకాయలపాటి శివనాగ రాణి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు, సిఐటియు జిల్లా నాయకులు ఎస్ఎస్ చెంగయ్య మాట్లాడారు. ఒకవైపున పెట్రోల్ డీజిల్, గ్యాస్, ధరలను విపరీతంగా పెంచి ప్రజల నెత్తిన భారాలు వేయడమే కాక, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు. రైతుల, వ్యవసాయ కార్మికుల, అసంఘటిత కార్మికుల హక్కులను మోడీ కాలరాశారని ఆయన మండిపడ్డారు. రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారని, ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారని, నిరంకుశ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బడ్జెట్లో రూ.2 లక్షల కోట్లు కేటాయించాలన్నారు. ఉపాధి కూలీలకు ఏడాదిలో 200 పని దినాలు, రోజు కూలి రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆన్‌లైన్ మస్టర్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. తుపాను నష్టపరిహారాలను, ఇన్పుట్ సబ్సిడీలను రైతులకు వెంటనే ఇవ్వాలని, రైతులందరికీ పంటల బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. సాగులో ఉన్న కౌలు రైతులకే, నష్టపరిహారాలు బీమా వర్తింపజేయాలన్నారు. విద్యుత్ చట్ట సవరణ బిల్లును ఉపసంహరించి, స్మార్ట్ మీటర్ల బిగించే విధానాన్ని నిలిపేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పి.బాలకృష్ణ, ఎన్.భారతి, ఎం.సుహాస్, జి.సాంబిరెడ్డి, వెంకటయ్య, ఎం.శ్రీనివాసరెడ్డి, కె.వెంకటేశ్వరరావు, డి.వెంకటరెడ్డి, ఎ.రంగారావు, డి.రాజేంద్రబాబు, గోపాల్‌రావు, కె.ఈశ్వరరెడ్డి, ఎస్.కె ఎర్రపీరు, డి.విజయభాస్కరరెడ్డి, కె.వెంకటయ్య, ఆర్‌వి.రాఘవయ్య, వై.బర్నబాస్, టి.బక్కిరెడ్డి పాల్గొన్నారు.

మాజీ గవర్నర్ రోశయ్య విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-సత్తెనపల్లి : మంత్రిగా అన్ని శాఖలను సమర్థవంతంగా నిర్వహించి, ఆర్యవైశ్యులకు అండగా నిలిచిన మాజీ గవర్నర్ రోశయ్య జీవితం ఆదర్శనీయమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పట్టణంలోని గుంటూరు- మాచర్ల ప్రధాన రహదారి పక్కన బాలాజీ స్వీట్స్ సమీపంలో ఏర్పాటు చేసిన కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని మంత్రి రాంబాబు శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభకు మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు అధ్యక్షత వహించారు. మంత్రి మాట్లాడుతూ రోశయ్యను తట్టుకోలేక అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు శాసనమండలినే రద్దు చేశారని చెప్పారు. ముక్కుసూటి తత్వాన్ని రోశయ్య వద్దే తాను నేర్చుకున్నానని అన్నారు. వైసిపి గుంటూరు జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం, సయోధ్య కుదర్చటంలో రోశయ్య దిట్టన్నారు. సున్నితమైన నేర్పరితత్వం, చమత్కారవంతమైన ప్రసంగం రోశయ్య సొంతమన్నారు. ఆయన జీవితం నుండి నేటితరం రాజకీయ పాఠాలు నేర్చుకోవచ్చని వివరించారు.



గుంటూరు మిర్చియార్డు చైర్మన్ ఎన్.రాజనారాయణ మాట్లాడుతూ ఎన్‌టి రామారావుకు, చంద్రబాబు నాయుడుకు తన చమత్కారాల వాగ్ధాటితో చెమటలు పట్టించడం రోశయ్యకే సాధ్యమన్నారు. అనంతరం గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, రాష్ట్ర పర్యావరణ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బా చంద్రశేఖర్ మాట్లాడారు. రోశయ్య పేరుతో ఒక ప్రాంతానికో, భవనానికో పేర్లు పెట్టాలని, ఆయన పేరుతో సామాజిక చైతన్య, ప్రోత్సాహ కార్యక్రమాలు నిర్వహిస్తే బాగుంటుందని మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఎఎంసీ చైర్మన్ బాబురావు, నాయకులు డాక్టర్ గీతా హాసంతి, పి.సూరిబాబు, కె.కపిలవాయి విజయ్ కుమార్, వి.శరత్, అచ్యుత శివప్రసాద్, ఆర్యవైశ్య నాకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల పోరాటం స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-గుంటూరు : సమస్యల పరిష్కారానికి 42 రోజులపాటు, అనేక నిర్భంధాలను ఎదుర్కొని చివరి వరకూ మొక్కవోని దీక్షతో సాగించిన అంగన్‌వాడీల పోరాటం స్ఫూర్తిదాయకం అని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ అన్నారు. శుక్రవారం పాతగుంటూరు సిఐటియు కార్యాలయంలో జరిగిన అంగన్‌వాడీల అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఎబిఎన్ కుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యవక్తగా సుబ్బరావమ్మ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ఎంత మొండిగా వ్యవహరించిందని, చివరికి అంగన్‌వాడీల పట్టుదలకు, పోరాట పటిమకు తలొగ్గక తప్పలేదన్నారు. ఐక్యంగా రాజీలేని పోరాటం నడిపిన అంగన్‌వాడీలకు ఉద్యమ అభినందనలు తెలిపారు. పోరాడి సాధించుకున్న హక్కులు నిలబెట్టుకోవటం కోసం అప్రమత్తంగా ఉండాలన్నారు. సమ్మె విరమణ సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ తక్షణమే అమల్లోకి తీసుకురావాలని కోరారు. యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు వై.నేతాజి మాట్లాడుతూ గతంలో కార్మిక వర్గం సాధించిన విజయాలన్నీ పోరాటాల ద్వారానే అని గుర్తు చేశారు. పోరాటాలతోనే కార్మిక వర్గానికి స్వేచ్ఛ, హక్కులు లభిస్తాయని మరోసారి అంగన్‌వాడీల పోరాటం ద్వారా రుజువైందన్నారు. అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దీప్తి మనోజ, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి మాట్లాడుతూ స్కీం వర్కర్లు అందరూ హక్కుల కోసం ఐక్య పోరాటాలు చేయాలని కోరారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ, యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు సుకన్య, రాధ, రమాదేవి, వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి :తమకు న్యాయంగా రావాల్సిన సమాన పనికి సమాన వేతనం, కనీస వేతనాలు వర్గ పోరాటాల ద్వారానే సాధించుకోవచ్చని సిఐటియు గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ప్రకాష్‌నగర్ సెంటర్‌లో ఆశ, అంగన్‌వాడీ, మున్సిపల్ కార్మికుల విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి అంగన్‌వాడీ మండల కార్యదర్శి తబిత అధ్యక్షత వహించారు. నేతాజీ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఆశ, అంగన్‌వాడీ, మున్సిపల్ కార్మికుల పోరాటాలన్నీ జట్టు కట్టి ఐకమత్యంగా సాధించుకున్నవే అని వివరించారు. 42 రోజుల పాటు జరిగిన అంగన్‌వాడీల పోరాటం ఇటీవల జరిగిన అతి పెద్ద పోరాటమని చెప్పారు. అనివార్య పరిస్థితుల్లో డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించిందని, కార్మికుల ఐక్యతతోనే ఇది సాధ్యమైందని తెలిపారు. కష్టజీవులకు ఐక్యతే ఆయుధమన్నారు సమావేశంలో సిఐటియు తాడేపల్లి ప్రధాన కార్యదర్శి వేముల దుర్గారావు, కొట్టె కరుణాకరరావు, కె.లక్ష్మి, రేణుక, మాణిక్యం, ఫాతిమ, సుజాత, కిరణ్మయి, వెంకటలక్ష్మి, నాగలక్ష్మి, వెంగమ్మ, సంతోషం, అమృత, మరియమ్మ, శశిరాణి, తంబిరాణి పాల్గొన్నారు.

ప్రజాశక్తి దుగ్గిరాల :అంగన్వాడీలు సంఘటితంగా పోరాడి తమ సమస్యలను సాధించుకున్నారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు తెలిపారు. మండల కేంద్రం దుగ్గిరాలలో శుక్రవారం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ నాయకురాలు పి జయ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వై స్టాలిన్ జె బాలరాజు బి అమ్మిరెడ్డి సిహెచ్ పోతురాజు సుజాత తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి:రాష్ట్రంలో అంగన్వాడీలంతా ఐక్యంగా పోరాడి విజయం సాధించారని, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ మినిట్స్ లో అంగీకరించిన డిమాండ్లన్నీ ఏ ప్రభుత్వం ఉన్న అమలు జరపాల్సిందేనని లేకుంటే పోరాటమే మన ఆయుధమని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బారావు అమ్మ అన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన అంగన్వాడీల అభినందన సభకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సభకు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటూరు మల్లేశ్వరి అధ్యక్షత వహించారు. సుబ్బరావమ్మ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ 42 రోజుల పాటు సాగిన అంగన్వాడీల సమ్మె పోరాటంలో ప్రభుత్వం అనేక నిర్బంధాలు, బెదిరింపులకు పాల్పడిందని



సత్తెనపల్లి సభలో సుబ్బరావమ్మకు పూలబొకే అందజేస్తున్న అంగన్వాడీలు

అన్నారు. చివరిసారిగా జరిగిన చర్చలలో ప్రభుత్వం తప్పనిసరి పరిస్థితుల్లో దిగివచ్చి అంగన్వాడీల డిమాండ్లను అంగీకరించిందని అన్నారు.వేతనాలు జూలై నెలలో అన్ని యూనియన్లతో చర్చించి సముచిత మైన వేతనాలను నిర్ణయిస్తామని హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు. గ్రాడ్యుటి అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదని, ఇది కేంద్ర ప్రభుత్వం పరిధిలోదని,సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం అమలు చేస్తామని కేంద్రానికి ముఖ్యమంత్రి ద్వారా లేక వ్రాస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ చర్చలలో అంగీకరించిన డిమాండ్లన్నీ పిఎస్ చీఫ్ సెక్రటరీ, ఉన్నతాధికారుల సమక్షంలో మినిట్స్‌లో పెట్టడం జరిగిందని అన్నారు. అయితే అనేక మందికి అనుమానాలు ఉండడం సహజమేనని అయితే జూలై నాటికి ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న మినిట్స్ లో అంగీకరించిన డిమాండ్లన్నీ అమలు చేసి తీరాలని లేని పక్షంలో పోరాటమే మనకున్న ఆయుధమని అన్నారు. ఇన్ని రోజులపాటు విరోచితమైన పోరాటం జరిపిన అంగన్వాడీలకు,వారికి అండగా నిలిచిన సిఐటియు ప్రజా సంఘాల వారికి, సోదర సంఘాల వారికి అభినందనలు తెలిపారు. సభలో పాల్గొన్న సిపిఎం పలనాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ మాట్లాడుతూ అంగన్వాడీలు చేసిన విరోచితమైన పోరాట స్ఫూర్తికి ఆయన అభినందనలు తెలిపారు. అంగన్వాడీల న్యాయమైన పోరాటానికి సిపిఎం ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ధరణికోట విమల, సిఐటియు మండల కార్యదర్శి పెండ్యాల మహేష్, ఐద్వా పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి రజని, పట్టణ కార్యదర్శి గద్దె ఉమాశ్రీ, రైతు సంఘం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వై రాధాకృష్ణ, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్ ఆంజనేయ నాయక్, హనుమంతు రెడ్డి, కెవిపిఎస్ నాయకులు జి రవిబాబు చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కట్టా శివ దుర్గారావు, అనుముల వీరబ్రహ్మం, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పొట్టి సూర్యప్రకాశరావు, గుంటుపల్లి బాలకృష్ణ, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బారావమ్మకు బొకే ఇచ్చి అభినందించారు. అనంతరం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని 100 మీటర్ల జాతీయ జెండాను అంగన్వాడీలంతా రెండు వైపులా పట్టుకొని పట్టణంలోని ప్రధాన వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు.





తాడేపల్లిలో మాట్లాడుతున్న వై నేతాజీ



దుగ్గిరాలలో మాట్లాడుతున్న ఈమని అప్పారావు



సత్తెనపల్లి సభలో మాట్లాడుతున్న సుబ్బరావమ్మ



వివా, వివిఐటిలో గణతంత్ర దినోత్సవాలు

ప్రజాశక్తి తెనాలి :వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల, వివ ద స్కూల్ నంబూరు లో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గుంటూరు పదవ ఆంధ్రగల్స్ బెటాలియన్ ఎన్సిసి కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ ఎస్వీఎస్ సుదర్శన్ పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. వివిఐటి, వివా ఎన్సిసి విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. క్రీడా, సాంస్కృతిక రంగాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. అలాగే పాఠశాల వార్షికోత్సవ వేడుకలను వివిఐటి చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ ప్రారంభించారు. వార్షికోత్సవ వేడుకలలో విద్యార్థుల సాంస్కతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంఘిక నాటిక 'నాన్నా నాతో ఉంటావా' విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై మల్లికార్జున రెడ్డి, మామిళ్ళపల్లి వేదవాణి, వివా డైరెక్టర్ లెఫ్టినెంట్ కల్నల్ కె ఎస్ రావు, ప్రిన్సిపల్ చదలవాడ సరళ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- ఎఎన్‌యు :ప్రపంచ దేశాలతో పోలిస్తే భారతదేశ ప్రజాస్వామ్యం ఎంతో ప్రత్యేకమైనదని అది నిరంతరం కొనసాగాలని ఏఎన్యూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం యూనివర్సిటీలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. జాతీయ పతాకాన్ని ఎగురవేసి వీసి శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా వర్సిటీలో ఉన్న స్వాతంత్ర సాధన నాయకులను ,దేశ అత్యున్నత పౌరులుగా గుర్తింపు పొందిన వారి విగ్రహాలకు పూలమాలలతో నివాళులర్పించారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి. సిద్దయ్య అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి .కరుణ వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్, కోఆర్డినేటర్లు, విభాగాధిపతులు పాల్గొన్నారు.

విశ్వకర్మ యోజన పథకం పేరుతో డబ్బులు వసూలు

ప్రజాశక్తి-తాడేపల్లి :ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం పేరుతో మంగళగిరి నియోజకవర్గంలో పెద్దఎత్తున డబ్బులు వసూళ్లకు పూనుకున్నారు. తాడేపల్లి ముగ్గురోడ్డులో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకుంటే 18 రకాలైన పెయింటిగ్స్, టైలరింగ్, చేపల వలలు తదితర వృత్తులకు రూ.2 లక్షలు లోన్లు వస్తాయని నమ్మబలుకుతున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే వారి రూ.200 వసూలు చేస్తున్నారు. ఉచితంగా కుట్టుమిషన్ శిక్షణ నేర్పిస్తామని, రోజుకు రూ.500 స్టైఫండ్ ఇస్తామని నమ్మబలుకుతున్నారు. తెలంగాణలో జరిగిన ఎన్నికల్లో ప్రధాని ఒక సభఎలో మాట్లాడిన వీడియో క్లిప్‌ను ఇందుకు ఉదాహరణగా చూపుతున్నారు. మంగళగిరి బాప్టిస్టు పేట నుంచి దారా మౌనిక అనేక యువతి శుక్రవారం తాడేపల్లి వచ్చి ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రజాశక్తి దీనిపై వివరణ కోరగా మంగళగిరిలో తమ కార్యాలయం ఉందని, అందులో సంప్రదించాలని చెప్పారు.

నిరాధార ఆరోపణలు తగవు

ప్రజాశక్తి-తాడేపల్లి

కొంతమంది వ్యక్తులు తమపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని కెసివర్క్స్ హైస్కూల్ ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు, పిఇటి దాసరి చలపతిరావు చెప్పారు. శుక్రవారం ఆయన హైస్కూల్లో విలేకరులతో మాట్లాడుతూ తనకు డబ్బులు ఇచ్చామని చెబుతున్న వారు ఆధారాలు ఉంటే తీసుకురావాలన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా పాఠశాలలో ఉన్న విద్యా వాలంటీర్లు గౌరవ వేతనం ఎవరు ఇస్తున్నారని కరస్పాండెంట్ వాకబు చేయలేదా అని నిలదీశారు. ఒక ప్రభుత్వ ఉద్యోగిని తీసే హక్కు కరస్పాండె ంట్‌కు ఉందా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక మంది దాతల ద్వారా పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం టాయిలెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. పాఠశాలలో ముగ్గురు మాత్రమే స్టాఫ్ ఉన్నారని, ఈ ప్రాంతంలో ఉన్న పేద విద్యార్థులకు విద్య అందించాలనే ఉద్దేశంతో తన సొంత నిధులు వెచ్చించి వాలంటీర్లకు జీతాలు ఇస్తున్నట్లు తెలిపారు. తనను సస్పెండ్ చేశామని చెప్పే వారు సస్పెండ్ ఆర్డర్‌ను హైకోర్టు కొట్టివేసిందని గుర్తు చేశారు. తన మీద నిరాధారమైన ఆరోపణలు చేస్తే పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు.

క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభం

పాల్గొన్న మంత్రులు అంబటి, విడదల

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

క్రెడాయ్ గుంటూరు చాప్టర్ ఆధ్వర్యంలో మెగా ప్రాపర్టీ షోను స్థానిక సిద్ధార్ధ కల్యాణ మండపం శుక్రవారం ప్రారంభం అయింది. మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రదర్శనను రాష్ట్ర మంత్రులు విడదల రజనీ, అంబటి రాంబాబు ప్రారంభించారు. రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, మేయర్ కావటి మనోహర్ నాయుడు, ఎమ్మెల్యే



మేకతోటిసుచరిత, మాజీ మంత్రులు డొక్కా మాణిక్య వర ప్రసాద్, రావెలకిషోర్‌బాబు తదితరులు హాజరు అయ్యారు. ఈసందర్భంగా జరిగిన సభకు క్రెడాయ్ గుంటూరు చాప్టర్ అధ్యక్షులు మామిడి రాము అధ్యక్షత వహించారు. మంత్రి విడదల రజనీ మాట్లాడుతూ నిర్మాణ సంస్థలు ప్రజలకు తగిన సమాచారం ఇచ్చేందుకు ఈ ప్రదర్శనలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. క్రిడాయ్ రాష్ట్రఅధ్యక్షులు ఆళ్ల శివారెడ్డి, గుంటూరు చైర్మన్ ఆళ్లసతీష్ రెడ్డి, ఉపాధ్యక్షులు మెట్టుసాంబశివారెడ్డి, కార్యదర్శి తియ్యగూర వినోద్ రెడ్డి, శివనాగేశ్వరరావు, రమాకాంత్, గుంటూరు వెంకటరెడ్డి, పి.వేణుగోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవం


పోలీసుల నుండి గౌరవవందనం స్వీకరిస్తున్న కలెక్టర్, ఎస్పీ



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సత్తెనపల్లి రోడ్డులోని జిల్లా క్రీడా ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన 75వ గణతంత్ర దినోత్సవం కన్నుల పండువగా జరిగింది. జిల్లా కలెక్టర్ ఎల్. శివశంకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా ఎస్పి వై.రవిశంకర్‌రెడ్డితో కలిసి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. పోలీసు అధికారులు, ఎన్‌సిసి క్యాడెట్లు, స్కౌట్ అండ్ గైడ్స్ వాలంటీర్ల కవాతు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రభుత్వ శాఖలతో శకటాల ప్రదర్శన, పోలీసులతో కవాతు నిర్వహించారు. వేడుకలకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ బ్రిటిష్ వారి బానిస సంకెళ్ల నుండి భారతదేశం స్వాతంత్ర్యం పొంది గణతంత్ర రాజ్యంగా అవతరించిందన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో వీరుల త్యాగాలను, వారి ఆశయాలను గుర్తు చేశారు. అనంతరం వివిధ శాఖల్లో ప్రతిభ చూపిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను ప్రదానం చేశారు.


సిఎం నుండి అవార్డులు పొందిన పోలీసు అధికారులను సత్కరిస్తున్న కలెక్టర్ శివశంకర్, ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

ప్రదర్శనల్లో బహుమతులు వీరికే..

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట సత్తెనపల్లి రోడ్డులో గల జిల్లా క్రీడా ప్రాంగణంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులు సయ్యద్ జనాబ్ బేగం, బి.వెంకటలక్ష్మిను జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ సత్కరించారు. ప్రముఖ అంధ క్రికెట్ క్రీడాకారుడు, అర్జున అవార్డు గ్రహీత అజయ్‌కుమార్‌రెడ్డిని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎస్పీ రవిశంకరరెడ్డి సత్కరించారు. శకటాల ప్రదర్శనలో విద్యా శాఖ శకటం ప్రథమ బహుమతి, వ్యవసాయ అనుభంద శాఖల శకటానికి ద్వితీయ బహుమతి, గృహ నిర్మాణ శాఖ శకటానికి తృతీయ బహుమతి దక్కించుకున్నాయి. వివిధ పాఠశాలల విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. చిలకలూరిపేట ఎఎంజి పాఠశాల విద్యార్థుల 'తల్లీ భారతి వందనం' నృత్యానికి ప్రథమ బహుమతి, రావిపాడు ఆక్స్‌ఫర్డ్ హై స్కూల్, విద్యార్థుల జడ కోలాటానికి ద్వితీయ బహుమతి, నరసరావపేట శంకరభారతిపురం పాఠశాల విద్యార్థులు 'పలనాడు పాట'కు నృత్య ప్రదర్శనకు తృతీయ బహుమతులు లభించాయి. క్రీడా ప్రాంగణంలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో ప్రథమ బహుమతిని అటవీ శాఖ, రెండవ బహుమతిని ఉద్యాన శాఖ, మూడో బహుమతి జిల్లా నీటి యాజమాన్య శాఖలకు అందించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి నుండి ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్న పోలీసు అధికారులు పల్లపురాజు, పి.శంకరరావు, జి.వి.యస్.ఆర్. ఆంజనేయులును సత్కరించారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

స్థానిక వైసిపి కార్యాలయంలో జెండాను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఆవిష్కరించారు. దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందించారని కొనియాడారు. అనంతరం ఆయన స్థానిక ఏరియా వైద్యాశాలలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొన్నారు. మెరుగైన పనితీరు కనబరచిన సిబ్బందికి ప్రశాంసా పత్రాలు అందించారు.

ప్రజాశక్తి - నర్సరావుపేట

స్థానిక టిడిపి కార్యాలయంలో జెండాను ఆవిష్కరించగా ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడారు. గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలేశారు. నాయకులు జి.కోటేశ్వరరావు, డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, కె.రమేష్, వి.విశేశ్వరవు, పి.జగ్గయ్య, డి.ఉదయ్‌శ్రీ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ టిడిపి పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్ అధ్వర్యంలో జెండాను ఎగురవేశారు.


ప్రజాశక్తి - మాచర్ల


తహశీల్ధార్ కార్యాలయం, అంబేద్కర్ పార్క్ తదితర చోట్ల జాతీయ జెండాలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి ఆవిష్కరించారు. టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇన్‌ఛార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి జెండాలను ఆవిష్కరించారు. పలు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జెండాలను ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్మన్ ఎం.చినఏసోబు, కమిషనర్ ఇవి రమణబాబు, బి.మంగమ్మ, బి.శ్రీనివాసరావు, మాజీ చైర్మన్ టి.కిషోర్, ఎంపిడిఒ సరోజనిదేవి, తహశీల్దార్ మహమ్మద్ హుస్సేన్ పాల్గొన్నారు.


మాచర్ల




నరసరావుపేట


చిలకలూరిపేట



సత్తెనపల్లిలో జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు


మురళీకృష్ణ తల్లికి మెడల్ కాపీని అందిస్తున్న పోలీసులు

అమర జవాన్ మురళీకృష్ణకు గ్యాలంటరీ మెడల్

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మండలంలోని గుడిపూడికి చెందిన సిఆర్‌పిఎఫ్ జవాన్ శాఖమూరి మురళీకృష్ణ ఛత్తీస్‌ఘడ్‌లో 2021లో నక్సల్స్‌తో జరిగిన ఎదురు కాల్పుల్లో మరణించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మురళీకృష్ణకు గ్యాలంటరీ మెడల్ ఇచ్చారు. మెడల్ కాపీని అతని తల్లికి సిఆర్పిఎఫ్ కమాండెంట్ ఆర్కే పాండా అందచేశారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. డిప్యూటీ కమాండెంట్ ఎన్‌పి రజిత, సిఆర్పిఎఫ్ సిబ్బంది, సత్తెనపల్లి రూరల్ పోలీసులు పాల్గొన్నారు.

ఉత్తమ అధికారులకు అవార్డులు

ఉత్తమ అధికారిగా పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ నుండి ప్రశాసా పత్రాన్ని ఆర్డీవో బిఎల్ఎన్ రాజకుమారి, తహశీల్దార్ సురేష్, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ బోసుబాలు అందుకున్నారు. వీరికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.


అవార్డును అందుకుంటున్న ఆర్డీవో

ఉత్తమ ఉద్యోగిగా షేక్ ఆయేషా

ప్రజాశక్తి - చిలకలూరిపేట

మండలంలోని వేలూరుకు చెందిన షేక్ ఆయేషా యడ్లపాడు మండలం తిమ్మాపురం రైతు భరోసా కేంద్రంలో విహెచ్ఎగా పని చేస్తున్నారు. విధుల్లో ప్రతిభ చూపినందుకు గాను జిల్లా కలెక్టర్ నుండి ప్రశాసా పత్రాన్ని రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా ఆయేషా అందుకున్నారు.



సిఐ బ్రహ్మంకు సేవా పురస్కారం

ప్రజాశక్తి - అమరావతి

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో శుక్రవారం నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకల్లో ఉత్తమ సేవా పరస్కారాన్ని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ నుండి అమరావతి సిఐ బ్రహ్మం అదుకున్నారు. ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



సిపిఎం యడ్లపాడు మండల కన్వీనర్ తోకల కోటేశ్వరరావుకు సతీవియోగం

ప్రజాశక్తి - యడ్లపాడు

సిపిఎం మండల కన్వీనర్ తోకల కోటేశ్వరరావు భార్య లక్ష్మీకాంతం (69) శుక్రవారం సాయంత్రం గుండెపోటుతో మరణించారు. వీరికి ఇద్దరు కుమారులున్నారు. లక్ష్మీకాంతం ఐద్వా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. అంత్యక్రియలు శనివారం ఉదయం 11 గంటలకు లింగారావుపాలెంలో నిర్వహిస్తామని కుటుంబీకులు తెలిపారు. లక్ష్మీకాంతం మృతి విషయం తెలుసుకున్న పలువురు నాయకులు, కార్యకర్తలు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.



ఒకే ఇంట్లో ముగ్గురికి అవార్డులు

ప్రజాశక్తి - రెంటచింతల : 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని పాలువాయికి చెందిన ఒకే కుటుంబంలో వివిధ శాఖలలో పనిచేస్తున్న ముగ్గు రిలో ఒకరు రాష్ట్రస్థాయిలో ఇద్దరు జిల్లాస్థాయిలో అవార్డులు అందుకున్నారు. ఏపీ ట్రాన్స్‌కోలో ఏఈగా పనిచేస్తున్న సొంటిరెడ్డి హైమావతి ఏపీ సిపి డిసిఎల్ సిఎండి సంతోష్‌రావు నుండి ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్నారు. పంచాయతీరాజ్ ఇన్‌ఛార్జి డిఇగా పనిచేస్తున్న పాశం శ్రీనివాస్‌రెడ్డి పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ నుండి వరుసగా ఐదోసారి అవార్డును అందుకున్నారు. రెంటచింతల మండలం గోలి గ్రామంలో వీఆర్వోగా పనిచేస్తున్న పాశం నాసరరెడ్డి ఉత్తమ బిఎల్ఓగా అవార్డును కలెక్టర్ నుండి అవార్డునందుకున్నారు. ఒకే కుటుంబానికి చెందిన వారిని ఎమ్మెల్యే పిన్నెల్లి రావకృష్ణారెడ్డితోపాటు పలువురు అభినందించారు.


అవార్డు అందుకుంటున్న శ్రీనివాస్‌రెడ్డి



9 మంది వైద్యులకు పురస్కారాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : జిల్లా వైద్యారోగ్య శాఖలో పనిచేస్తున్న 9 మంది వైద్యులు ఉత్తమ సేవా ప్రశంసా పురస్కారాలను జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ నుండి అందుకున్నారు. వీరిలో జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ బి.రవి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బి.గీతాంజలి, జిల్లా మలేరియా అధికారి ఆర్.రవీంద్ర రత్నాకర్, జిల్లా కన్సల్టెంట్ నాణ్యత హామీ డాక్టర్ ఎన్.రాంప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ షేక్ ఖాజావలి, మాచవరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.ప్రసాదరావు, క్రోసూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాలంకమ్మ బాయ్, దుర్గి స్టాఫ్‌నర్స్ బి.రాజారత్నం, ముప్పాళ్ల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పి.ఆంజనేయులు ఉన్నారు.

మాచర్ల అధికారులకు అవార్డులు

ప్రజాశక్తి - మాచర్ల : మండలానికి చెందిన పలువురు అధికారులు ఉత్తమ సేవా పురస్కారాలను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ నుండి అందుకున్నారు. వీరిలో తహశీల్దార్ మహమ్మద్ హుస్సేన్, మున్సిపల్ కమిషనర్ ఇవి రమణబాబు, అర్బన్ సిఐ పి.శరత్ బాబు, రూరల్ సిఐ ఎస్‌కె సమీముల్లా, వ్యవసాయశాఖ అధికారి కె.లక్ష్మారెడ్డి, ఎస్‌టిఒ రామ్‌నాయక్, రూరల్ ఎస్ఐ కె.రాజశేఖర్, మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వెంగయ్య ఉన్నారు. వీరంతా పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో శుక్రవారం నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకల్లో ప్రశంసా పత్రాలను స్వీకరించారు. వీరికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

సచివాలయాలతో క్షేత్రస్థాయికి పరిపాలన

పంట నష్టం పరిహారంపై ప్రభుత్వానికి నివేదికలు

గణతంత్ర దినోత్సవంలో జిల్లా కలెక్టర్





ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గ్రామ, వార్డు సచివాలయాల ఏర్పాటు ద్వారా పరిపాలన వ్యవస్థను ప్రజల ముంగిటకు తీసుకువెళ్లామని జిల్లా కలెక్టరు మల్లి వేణుగోపాల్ రెడ్డి తెలి పారు. శుక్రవారం స్థానిక పోలీసు కవాతు మైదానంలో జరిగిన 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేసి, పోలీస్ పెరేడ్‌ను పరిశీలించారు. పోలీసు బలగాలు, ఎన్‌సిసి, స్కౌట్స్ అండ్ గైడ్స్ క్యాడెట్ల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా సర్వతోముఖాభివృద్ధికి సంక్షేమ కార్యక్రమాల అమలుకు జిల్లా యంత్రాంగం సమిష్టి కృషి చేస్తుందన్నారు. జిల్లాలో 568 సచివాలయాల ద్వారా 543 సేవలు ప్రజలకు అందిస్తున్నట్టు తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ శాఖలలో అమలు చేస్తున్న కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, నవరత్న పథకాలలో సాధించిన ప్రగతిని జిల్లా కలెక్టరు వివరించారు. గత డిసెంబరులో సంభవించిన తుపాను వల్ల దెబ్బతిన్న పంటలకు సంబంధించి 39,870మంది రైతులకు రూ.47 కోట్లు పరిహారం అందివ్వాలని ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు. ఉద్యాన పంటలకు సంబంధించి 12,993 మంది రైతులకు రూ.14.44కోట్ల మేరకు పరిహారం ఇవ్వాలని కోరామన్నారు.

సంక్షేమం, అభివృద్ధిపై శకటాల ప్రదర్శన

జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని వివరిస్తూ శకటాల ప్రదర్శన కొనసాగింది. నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళ పథకం వైఎస్సార్ జగనన్న కాలనీలలో చేపడుతున్న ఇళ్ళ నిర్మాణం పై గహనిర్మాణ సంస్థ, రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, ఇతర పథకాల పై వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ మరియు ఏపీఎంఐపీ శాఖ, సంచార పశు వ్యాధి నిర్ధారణ పథకం పై పశు సంవర్ధక శాఖ, జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు, వాహన మిత్ర, గుడ్ సమార్టిన్ చట్టం తదితర పథకాలపై జిల్లా రవాణాశాఖ, నాడు,నేడు అభివద్ధి పనులు, విద్యాశాఖలో అమలు చేస్తున్న పథకాల పై విద్యా శాఖ సమగ్ర శిక్ష శాఖ, వైఎస్సార్ తోడు, వైఎస్సార్ ఆసరా, డ్వాక్ర సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణాల పంపిణీ తదితర సంక్షేమ కార్యక్రమాలపై డీఆర్డీఏ-వైఎస్సార్ క్రాంతి పథకం శాఖ, సామాజిక న్యాయ మహా శిల్పం, సంక్షేమ పథకాల పై ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ, అగ్నిప్రమాదాల నివారణ పై రాష్ట్రవిపత్తుల స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ, వినియోగదారుల రక్షణ చట్టం, ఎండీఎం ద్వారా ఇంటింటికి రేషన్ బియ్యం పంపిణీ, మద్ధతుధరకు దాన్యం కొనుగోలు తదితర కార్యక్రమాలపై వినియోగదారుల వ్యవహారాలు ఆహార మరియు పౌరసరఫరాలు శాఖ, 14వ జాతీయ ఓటర్ల దినోత్సవంపై అవగాహన పై రెవెన్యూశాఖ, డాక్టరు వైఎస్సార్ కంటి వెలుగు, 108,104 సేవలపై జిల్లా వైద్యారోగ్యశాఖ, పీఎంఈజీపీ, ఇతర పరిశ్రమల ప్రోత్సహకాలపై జిల్లా పరిశ్రమలు శాఖ, స్వచ్ఛతా హీ సేవా పై గుంటూరు నగరపాలక సంస్థ, క్లాప్ కార్యక్రమం పై జిల్లా ప్రజా పరిషత్, జగనన్న స్వచ్ఛ సంకల్పం, సుస్థిర అభివద్ధి లక్ష్యాలు -2030 పై జిల్లా పంచాయితీ రాజ్ రియు గ్రామీణాభివద్ధి, అంగన్ వాడీ ఫౌండేషన్ స్కూలు ఇతర కార్యక్రమాలపై జిల్లా మహిళాభివృద్ధి, శివు సంక్షేమ శాఖ, విద్యుత్ వాహనాల వినియోగం పై నెడ్ క్యాప్ సంస్థ శకటాల పెరేడ్‌ను జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పరిశీలించారు.

విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో పాఠశాల, కళాశాల విద్యార్థులు దేశభక్తి గీతాలకు ప్రదర్శించిన నత్య కార్యక్రమాలు స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను కీర్తిస్తూ, దేశభక్తిని చాటేలా కొనసాగాయి. హిందు కాలేజి హైస్కూల్, సెయింట్ జోసఫ్ బాలికల ఉన్నత పాఠశాల, ఎపిఆర్ జూనియర్ కళాశాల, శ్రీ వెంకటేశ్వర బాల కుటీర్, పట్టాభిపురం మున్సిపల్ కార్పోరేషన్ ఉన్నత పాఠశాల, శారదానికేతన్ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు దేశభక్తి గీతాలకు నత్యాలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలో శ్రీ వెంకటేశ్వర బాలకుటీర్‌కు మొదటి బహుమతి, సెయింట్ జోసఫ్ బాలికల ఉన్నత పాఠశాలకు ద్వితీయ బహుమతి, శారదానికేతన్ ప్రభుత్వం బాలికోన్నత పాఠశాలకు తతీయ బహుమతి ని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి అందించారు. శకటాల ప్రదర్శనలో జిల్లా రవాణాశాఖ కు మొదటి బహుమతి, జాతీయ ఓటర్ల దినోత్సవం (రెవెన్యూ శాఖ) కు ద్వితీయ బహుమతి, ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ సంక్షేమ శాఖకు తృతీయ బహుమతి జిల్లా కలెక్టరు అందించారు. ప్రభుత్వ శాఖలలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి, స్వచ్ఛందసేవా సంస్థ ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ మల్లీ వేణుగోపాల్ రెడ్డి ప్రశంసా పత్రాలు అందించారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తీ చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్ పరిశీలించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ హెనీ క్రిస్టీనా, జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, శాసనమండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం, కెఎస్ లక్ష్మణరావు, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్, అడిషనల్ ఎస్పీ సుప్రజ, జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖరరావు పాల్గొన్నారు.





మన రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శం

మంత్రి విడదల రజిని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి


భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో జాతీయజెండా ఎగురవేశారు. మంత్రి విడదల రజిని మాట్లాడుతూ గత 75 ఏళ్లలో దేశం అన్ని రంగాల్లో గణనీయమైన మార్పులు సాధించగలిగామన్నారు. పేదరిక నిర్మూలన, సామాజిక సమానత్వం ద్వారానే మన రాజ్యాంగ స్ఫూర్తి ని కాపాడిన వాళ్లం అవుతామని తెలిపారు. పేదలు తలెత్తుకుని తిరిగిన రోజు మహానుభావుల ప్రాణ త్యాగాలకు నిజమైన ఫలితం దక్కినట్లు అవుతుందన్నారు. సిఎం జగన్ పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. సామాజిక న్యాయ సాధన దిశగా విజయవతంగా ముందుకెళుతున్నారని తెలిపారు.



జెండా వందనం చేస్తున్న మంత్రి రజిని

ఆర్థిక అక్షరాస్యతలో ఉత్తమ సేవా పురస్కారాలు

ప్రజాశక్తి తెనాలి : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ రంగాలలో సేవలందించిన పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి ఉత్తమ సేవ పురస్కారాలను అందించారు. గుంటూరు పరేడ్ గ్రౌండ్స్ లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో గుంటూరు ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ ఎం రామకృష్ణ, రాష్ట్ర కోఆర్డినేటర్ వై బాబురావు జిల్లా కలెక్టర్ నుంచి ఉత్తమ సేవ ప్రశంశా పత్రాన్ని అందుకున్నారు. ఉత్తమ సేవ పురస్కారాలను అందుకున్న సందర్భంగా వారిని పలు వురు పట్టణ ప్రముఖులు అభినంది ంచారు.



కలెక్టర్ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న రామకృష్ణ, బాబురావు

ఘనంగా గణతంత్ర దినోత్సవాలు



ప్రజాశక్తి - తుళ్లూరు: రాజధాని అమరావతిలో శనివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తహశీల్దార్ మండల విద్యా వనరుల కేంద్రం, పోలీస్ స్టేషన్, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో ,పంచాయతీ, సిఆర్‌డిఎ కార్యాలయం లో వేడుకలు జరిగాయి. అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మూడు రంగుల జెండాను ఎగుర వేసి గణతంత్ర దినోత్సవంప్రాముఖ్యత గురించి వివరించారు. స్థానిక గ్రంధాలయం వద్ద మదర్ థెరిస్సా ఆటో యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. సిఐ ఎం ఆనందరావు ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జె నరేంద్ర, సిపిఎం నాయకులు పి బాబురావు, ఎన్ సి సి విద్యార్థినీలు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. రైతు దీక్షా శిబిరం వద్ద సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి రైతు నాయకులు కాటా అప్పారావు,రైతులు, మహిళలు నివాళులర్పించారు.

ప్రజాశక్తి-తాడేపల్లి : భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సూర్యారావు, తాడేపల్లి పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు ప్రతిజ్ఞ చేశారు. శుక్రవారం ఉదయం తాడేపల్లి పట్టణంలోని కృష్ణుని గుడి వద్ద గల మస్తర్ పాయింట్ వద్ద మున్సిపల్ కార్మికులతో రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేయించారు. బిజెపితో నేడు రాజ్యాంగ మూల సూత్రాలకే ప్రమాదం వచ్చిందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాని, రాంబాబు, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

హిందూ ఫార్మసీ కాలేజీలో..



స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కాలేజిలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇండియన్ ఆర్మీ విశ్రాంత బ్రిగేడియర్ సి.ఎస్.శ్రీరాములు జాతీయ పతాకం ఎగురవేశారు. కార్యక్రమంలో శ్రీరాములు, కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, ప్రిన్సిపాల్ ఎం.వి.నాగభూషణం, వైస్ ప్రిన్సిపాల్ కె.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ డిఐ కార్యాలయంలో..



స్థానిక చౌత్రా సెంటర్‌లోని ఉర్దూ డిఐ కార్యాలయంలో ఉర్దూ పాఠ శాలల ఉపతనిఖీ అధికారి ఎండి. ఖాసిం జాతీయ జెండా ఎగురవేసి వందనం చేశారు. జాతీయ నాయకులు త్యాగాల స్ఫూర్తితో పౌరులు నడుచు కోవా లని అన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

(ప్రజాశక్తి -గుంటూరు)



గుంటూరు తూర్పులో...

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గణతంత్ర దినోత్సవం సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జాతీయ జెండాను మహమ్మద్ ముస్తఫా, సమన్వయకర్త నూరిఫాతిమా శుక్రవారం ఆవిష్కరించారు. మొత్తం 26 డివిజన్ల పరిధిలో వేర్వేరు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను ముస్తాఫా, నూరిఫాతిమా ఎగుర వేసి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఎమ్మెల్యే ముస్తాఫా మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పాలనకు వైసిపి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాజ్యాంగ కర్తల బాటలో నడిచి దేశ అభ్యున్నతికి కషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల చైర్మన్స్ , డైరెక్టర్లు, కార్పోరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్ వేధింపులు తగదు

- **కమిషనర్ పై చర్యకు కార్మికుల డిమాండ్**

ప్రజాశక్తి - దాచేపల్లి

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల మున్సిపల్ కార్మికుల చేసిన సమ్మెలో భాగంగా దాచేపల్లి నగర పంచాయతి కార్మికులు కూడా సమ్మెలో పాల్గొన్నారు. సమ్మె కాలంలో మున్సిపల్ కమిషనర్ కార్మికులను పనిలోకి రావాలని, పోటీ కార్మికులను పెట్టి కార్మికులను బెదిరించాలని చూడటంతో, కార్మికులు ప్రతిఘటించి సమ్మె విజయవంతం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు విజయవంతం అయిన తర్వాత కార్మికులు పనిలో చేరారు. అయితే, సమ్మె కాలంలో జరిగిన దానిని వ్యక్తిగతంగా తీసుకొని కార్మికులను మున్సిపల్ కమిషనర్ దూషించడమే కాకుండా వేధింపులకు గురిచేస్తున్నారని కార్మికులు చెబుతున్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా దాచేపల్లి నగర పంచాయతీలో పని గంటల వేళలో మార్పులు చేసి కార్మికులను వేధింపులకు గురిచేస్తున్నారని అన్నారు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి కార్మికులను విషయం అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ తన ధోరణి మార్చుకోకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించి చట్టపరంగా మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకునే విధంగా రాష్ట్ర మున్సిపల్ ఆఫీసులో ఫిర్యాదు చేస్తామని అన్నారు. కమిషనర్‌ను సస్పెండ్ చేసే వరకూ సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సల్మాన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



డ్వాక్రా యానిమేటర్ల సమావేశం

ప్రజాశక్తి-దాచేపల్లి

దాచేపల్లి మండలంలోని దాచేపల్లి మండల కేంద్రంగా షేక్ అబ్దుల్ రసూల్ భవనం సిఐటియు కార్యాలయంలో శుక్రవారం విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పల్నాడు జిల్లా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వెలకపల్లి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ యానిమేటర్లకు నెలల తరబడి వేతనాలు పెండింగ్ ఉండటతో వారి కుటుం బాలు గడవక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పెండింగ్‌లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలను వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో జమ చేయాలని హెచ్ఆర్ అమలు చేయాలని, ఇన్సూరెన్స్ కల్పించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26,000కు పెంచాలని గ్రామ సమైక్య నుండి వియోలకు పెంచాలని డిమాండ్ చేశారు. పాలక పార్టీలు మారినప్పుడల్లా వీరిని తొలగించి కొత్తవారిని నియమించడం వల్ల వారికి భద్రత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్వాక్రా గ్రూపులు మెసేజ్ చేసే విధానాన్ని నిలిపివేయాలని, వీటిని వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీఏవోలు సుమతి, రమాదేవి, శైలజ, జ్యోత్స్న, దానమ్మ, పావని, నూకబత్తిని, మరియమ్మ, బి.నాగమణి, మాచర్ల మేరీ, హైమావతి, జయలక్ష్మి, అనంతలక్ష్మి, నాగలక్ష్మి, లోకయ్య, అచ్చయ్య, సంధ్య ,మల్లేశ్వరి, కాజుబి, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మువ్వన్నెల జెండా రెపరెపలు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పసుమర్రులోని శ్రీ మద్ది కామయ్య జెడ్‌పి పాఠశాలలో జెండాను హెచ్ఎం వై.హనుమంతరావు ఎగురవేశారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు అందించారు. చెకుముకి, కౌశల్ టాలెంట్ టెస్ట్‌లో పాఠశాలను ఉత్తమ స్థాయిలో నిలబెట్టిన ఉపాధ్యాయులు డి.పద్మావతి, డి.ఏసన్న నాయక్, పిఇటి పి.ఖాదర్ మస్తాన్‌కు జ్ఞాపికలు అందించారు. హాజరు విభాగంలో ప్రతి తరగతి నుండి ఒక విద్యార్థికి రూ.1,116ను బాబా మస్తాన్‌వలి అందించారు.ఎస్ఎ-1 పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ఇద్దరు పదో తరగతి విద్యార్థులకు షేక్ మొహమ్మద్ యాసీన్ రూ.500 చొప్పున ప్రోత్సహకాలు అందించారు.



ప్రజాశక్తి - యడ్లపాడు

తహశీల్దార్ వైవిబి కుటుంబరావు, ఎంపిపి పి.ఝాన్సీ సాగర్ ఆయా కార్యాలయాల వద్ద జెండాలను ఆవిష్కరించారు. గాంధీజీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలేశారు.



ప్రజాశక్తి-ముప్పాళ్ల

తహశీల్దార్ భవానీ శంకర్, ఎంపిడిఒ పుట్టారెడ్డి జాతీయ జెండాలను ఆవి ష్కరించారు. నార్నెపాడు జిఎంఆర్ మెమోరియల్ పాఠశాలలో డైరెక్టర్ జి.శివకుమార్ాెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించగా వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. పాఠశాలలు, పంచాయతీ కార్యాలయం వద్ద జెండాలను ఆవిష్కరించారు. వైసిపి నాయకులు ఎంజెఎం రామలింగారెడ్డి, ఎస్. గోపాలరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఆర్డీవో బిఎల్ఎన్ రాజకుమారి, తహశీల్దార్ సురేష్, ఎంపిడిఒ జీవి సత్యనారాయణ, ఎస్ఐ పి.రాంబాబు, ఇన్‌ఛార్జి ఎడిఎ శ్రీధర్‌రెడ్డి, పోస్ట్ మాస్టర్ కె.వెంకటేశ్వరరావు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. టిడిపి ప్రజా వేదిక వద్ద ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ జెండాను ఆవి ష్కరించారు.



ప్రజాశక్తి - విజయపురిసౌత్

స్థానిక పోలీస్ స్టేషన్‌లో జెండాను ఎస్ఐ డి.వెంకట కొండారెడ్డి ఆవిష్కరించారు. లాంచీ స్టేషన్‌లో మేనేజర్ శివారెడ్డి, హరితరిసార్ట్‌లో మేనేజర్ శ్రీనివాస్, నాగార్జునకొండలో సిఎ వెంకటయ్య, ఎత్తిపోతల గిరిజన ఆశ్రమ పాఠశాలలో హెచ్ఎం దుర్గా భవాని, ఎపిఆర్‌డిసిలో ప్రిన్సిపాల్ వైఎన్ఎస్ చౌదరి, ఎపిఆర్‌జెసిలో ప్రిన్సిపాల్ సరోజిని, ఫిల్టర్ హౌస్‌లో జేఈ లక్ష్మీనారాయణ, సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ప్రిన్సిపాల్ డి.మేరీ మంజుల, పీటీజీ పాఠశాలలో జెడ్‌పిటిసి మల్లుస్వామి, బికె పాలెం చెంచుకాలనీ ఆశ్రమ పాఠశాలలో హెచ్ఎం నాగేశ్వరరావు, ఆర్సీఎం పాఠశాలలో హెచ్ఎం సిస్టర్ సుజిత, క్యాంపు 2 పాఠశాలలో హెచ్ఎం మల్లికార్జునరావు, క్యాంపు-1 పాఠశాలలో హెచ్ఎం టి.వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం కాంతారావు, ఎస్టీ హాస్టల్‌లో వార్డెన్ యేషయ్య జాతీయ జెండాలను ఆవిష్కరించారు.



ప్రజాశక్తి - అమరావతి

అమరావతి పోలీస్ స్టేషన్‌లో సిఐ బ్రహ్మం జాతీయ జండాను ఆవిష్కరించారు. త్యాగమూర్తుల త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు.



ప్రజాశక్తి-ఈపూరు

విధి నిర్వహణలో తాను అందించిన సేవలకు గాను మండలంలోని అగ్నిగుండాల గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ఏరువ శ్రీనివాస్ రెడ్డి కలెక్టర్ లోతేటి శివశంకర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డిని సహోద్యోగులు



అభినందించారు.

ప్రజాశక్తి-రాజుపాలెం

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ తలుపుల శ్రీనివాస రావు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నళిని జెండాలను ఎగురవేశారు. మండల జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన మండల పార్టీ అధ్యక్షుడు తోట నరసయ్య, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు, అన్ని పంచాయితీ కార్యాలయాల్లో ఆయా పంచాయతీ కార్యదర్శులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

ప్రజాశక్తి-పెదకూరపాడు

తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జియా, ఎండిఒ కార్యాలయంలో ఎండిఒ నరసింహారావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై వెంకట్రావు,సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ప్రిన్సిపాల్, చైతన్య స్కూల్లో రాము, విద్యా విహార హై స్కూల్‌లో కోటేశ్వరరావు, కాక తీయ హై స్కూల్లో సాంబశివరావు జెండాలు ఎగరవేశారు.

ప్రజాశక్తి-నాదెండ్ల



మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈఓ ఆఐ ఆంజనేయులు గణతంత్ర వేడుకల విశిష్టత గురించి వివరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ నాగమల్లేశ్వంరావు , ఎంపిడిఒ జాకీర్ హుస్సేన్ ,ఎస్సై బలరాం రెడ్డి, ఏ ఓ హరి ప్రసాద్, ఎంపీపీ తలతోటి రాణ పాల్గొన్నారు

ప్రజాశక్తి - రెంటచింతల



సత్తెనపల్లిలో..

మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి దాసరి చౌడేశ్వరి సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -కారంపూడి



స్థానిక మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో తహశీల్దార్ శ్రీనివాస రావు యాదవ్ జెండాను ఎగురవేసి, గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.



కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కీర్తి స్రవంతి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నూజెండ్ల

మండలంలోని ఐనవోలు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ లక్ష్మీనారాయణరెడ్డి ఆధ్వర్యంలో జెండా వందనం చేశారు. ఏఎస్ఐ గాదె కోటిరెడ్డి పాల్గొన్నారు

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

రిటైర్డ్ ప్రభుత్వం ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఏరియా వైద్యాశాలలో రోగులకు పండ్లు పంపిణి చేసినట్లు యూనియన్ నాయకులు కె.లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. అసోసియేషన్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డు రామారావు ఆవిష్కరించారు.

సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - మాచర్ల

అత్యవసరంలో వైద్యం చేయించుకున్న పేదలకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆదుకుంటుందని ప్రభుత్వ విప్, ఎం.ఎల్.ఎ పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి స్పష్టం చేశారు. తన కార్యాలయంలో చింతరెడ్డి నరసమ్మకు రూ1.30లక్షలు, నలి అర్జున్‌కు రూ0.60లక్ష, పోరెడ్డి లక్ష్మారెడ్డికి రూ 2.40లక్షలు, నాగండ్ల ఆంజనేయులుకు రూ 4.50లక్షల చెక్కులను పంపిణి గావించారు. ఈ సందర్భంగా ిా, పిన్నెల్లి



రామక్రిష్ణారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు తురకా కిషోర్, బోయ రఘురామిరెడ్డి, మట్టారెడ్డి తదితర నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

సక్రమంగా జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి - రెంటచింతల: సమ్మె విరమించి విధుల్లో చేరిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జీతాలు చెల్లించాలని యూటీఎఫ్ గౌరాధ్యక్షురాలు డాక్టర్ చిన్నమ్మ ఒక ప్రకటనలో కోరారు.

స్టార్ హెల్త్ ఎస్ఎం స్టేషన్ ప్రారంభం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలోని వివేకానంద కాంప్లెక్స్ షాప్ నెంబర్ 75, 76 నందు నూతనంగా ఏర్పాటు చేసిన సేల్స్ మేనేజర్ స్టేషన్ ను స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ లావు అరుణ శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవం



తెనాలి పురపాలక సంఘ కార్యాలయంలో..

ప్రజాశక్తి-తెనాలి

వాడవాడలా మువ్వన్నెల జండా రెపరెపలాడింది. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్వాతంత్రోద్యమంలో అమరులైన త్యాగధనులను స్మరించుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వ్యాపారకూడళ్ల, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జాతీయ జండా ఎగురవేశారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్ జాతీయ జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ఎందరో త్యాగధనుల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం లభించిందని, వారిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థ కార్యదర్శి ఎం.భానుమతి, శ్రీమన్నారాయణలకు ఉత్తమ సేవా ప్రశంసా పత్రాలను అందించారు. స్థానిక పురపాలక సంఘ కార్లాలయంలో నిర్వహించిన గణ తంత్ర దినోత్సవ వేడుకల్లో కమిషనర్ ఎం. జస్వంతరావ, ఎమ్మెల్యే అన్నాబత్తుని శివ కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక, వైస్ చైర్మన్లు మాలేపాటి హరిప్రసాద్, అత్తోట నాగవేణి, పాల్గొన్నారు. స్థానిక బోస్ రోడ్డులోని జనసేన కార్యాలయంలో ఆ పార్టీ పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. పార్టీనాయకులు దివ్వెల మధుబాబు, జాకీర్, గౌరీశంకర్, టి. వెంకట రమణరావు, బి.రవికాంత్ పాల్గొన్నారు.

మార్తా గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్‌లో

స్థానిక సుల్తానాబాద్ సుందరయ్య నగర్‌లోని మార్తా గ్రూప్ ఆఫ్ నర్సింగ్ విద్యాసంస్థలలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల చైర్మన్ యనమల ఈశ్వర్ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చందన ఎడ్యుకేషనల్ ఇని స్టిట్యూట్ అధ్యక్షురాలు యనమల గీత, విద్యాసంస్థల మేనేజర్ పి. గిద్యోను, ప్రిన్సిపల్ పి.నళిని, ఏవో సిహెచ్ కమలాకర్, పిఆర్వో సిహెచ్ హను మంతరావు, సిబ్బంది దేవర్ధనరావు, ఎస్ రాజేష్, పి.రవికుమార్, నవ్య, చంద్రకాంత్ పాల్గొన్నారు. స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని చంద్రకళ పీజీ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను




మాట్లాడుతున్న చైర్మన్ ఈశ్వర్

నిర్వహించారు. పొట్టి శ్రీరాములు ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు నంబూరు వెంకటకృష్ణమూర్తి జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో బొలిశెట్టి ప్రభాకర్ రావు, పి సూర్యప్రకాశరావు, ప్రిన్సిపల్ నరేష్, దుర్గారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు. స్థానిక ఎస్ ఆర్ కే అండ్ కెఎస్ఆర్ గుప్తా కళాశాలలో పొట్టి శ్రీరాములు ఎడ్యుకేషనల్ సొసైటీ కోశాధికారి రావూరు సుబ్బారావు జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జి రామ్మోహనరావు, కె బద్రీనాథ్ గుప్తా, ప్రిన్సిపల్ గోగినేని విజయకృష్ణ, దశరథరామిరెడ్డి, రవికుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం జిల్లా పరిషత్ హైస్కూల్లో ఘనంగా జరిగాయి. పాఠశాలలోని జాతీయ పతాకాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.సుబ్బారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎంతో మంది వీరులు తమ ప్రాణాలను తణప్రాయంగా అర్పించారని అన్నారు.



వడ్డేశ్వరం జడ్పీ హైస్కూల్లో

భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగంగా అంబేద్కర్ రూపొందించారని కొనియాడారు. పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు కాకుమాను జోజప్ప, సుందర్ రాజు, బుజ్జిబాబు, వెంకటేశ్వరరావు, డివి రమణమ్మ, వైఎస్ఆర్సిపి గ్రామ నాయకులు గొడవర్తి శ్రీనివాసరావు, కత్తిక రాఘవరావు, షేక్ చిన్న రంగా షరీఫ్, పాల్గొన్నారు.



తాడేపల్లిలో..

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయం ముందు జాతీయ పతాకాన్ని ఎంటిఎంసి మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, పలు శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమరావతి కరకట్టపై ఉన్న ఆవరణలో మాజీ ఎంపి గోకరాజు గంగరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రామకృష్ణ, కార్యదర్శి ఎం. నర్సరాజు, పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పట్టణ టిడిపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుల వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వతహించారు. సీతానగరంలోని విజయ కీలాద్రిపై జరిగిన కార్యక్రమంలో జీయర్ ఆశ్రమం నిర్వాహకులు పురాణం వెంక టాచార్యులు పాల్గొన్నారు. తాడేపల్లి వైసిపి కార్యాలయంలో ఎంటిఎంసి అధ్యక్షులు వేమారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలకంపాడు మూడు బొమ్మల సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో జరిగిన కారర్యక్రమంలో దర్శనపు సామ్యేలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

పట్టణంలోని ఎస్ఎల్ఎం చైతన్య హై స్కూల్, ఆత్మకూరులోని చైతన్య స్కూల్లో, నవులూరులోని ఎన్ వి ఎస్ విద్యానికేతన్ లో గణతంత్ర వేడుకలు జరిగాయి. ఎస్ ఎల్ ఎం చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్ బాలకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రిన్సిపల్ ఎస్ సరళ కుమారి, ప్రొఫెసర్ వి శ్రీనివాసరావు, రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు, ఎస్ రామచంద్ర, ఉపాధ్యాయురాలు శ్రావణి, చందన పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఇచ్చే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



ఎస్ఎల్ఎం చైతన్య విద్యాసంస్థల్లో ..

మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని కమిషనర్ వి.నిర్మల కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ గంజి చిరంజీవి, అడిషనల్ కమిషనర్ కె.హేమమాలిని, డిప్యూటీ కమిషనర్ బి శివారెడ్డి, కార్పొరేషన్ సెక్రటరీ పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. పద్మశాలి సంఘ కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, జనసేన కార్యాలయంలో, మంగళగిరిలోని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయం గణతంత్ర దినోత్సవ వేడుకలు గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ నేతత్వంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.



ప్రజాశక్తి- పెదకాకాని రూరల్

స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ పి.రత్నం, పెదకాకాని శివాలయంలో ఆలయ సహాయ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో మల్లికార్జునరావు,మండల టిడిపి కార్యా లయంలో జాతీయ జెండాను మండల టిడిపి అధ్యక్షులు మురళీకృష్ణ ఆవిష్కరించారు. సిబార్ దంత వైద్య కళాశాలలో దంత వైద్య కళాశాల టాపర్ హర్షిణి జెండాను ఆవిష్కరించారు. డీన్ లింగమనేని కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల వద్ద, పి ఏ ఎస్ కళాశాల. నంది పాఠశాల. జెడ్పి పాఠశాల అశోక పాఠశాల లయన్స్ మాంటిసోరి పాఠశాల. శ్రీనివాస్ హై స్కూల్. నారాయణ హై స్కూల్‌లో జెండాలు ఎగురవేశారు. అశోక పాఠశాల విద్యార్థులు 75వ గణ తంత్ర సందర్భంగా .75 అడుగుల జాతీయ జెండాను వీధుల్లో ప్రదర్శించారు.

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. పొన్నూరు మండలం, గోళ్ళమూడిపాడులోని నాట్కో స్కూల్ ఆఫ్ లెర్నింగ్ పాఠశాలలో, పాఠశాల ప్రిన్సిపాల్ షిమ్మి జాయ్,నాట్కో ట్రస్ట్ మేనేజర్ రమణారెడ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పొన్నూరు మండల రెవెన్యూ అధికారి శ్రీకాంత్ కేదార్‌నాథ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండల కేంద్రం దుగ్గిరాలతో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలలలో జెండాలు ఎగురవేశారు.ఆయా కార్యాక్రమాల్లో తహశీల్దార్ కె.మల్లేశ్వరి, ఎంపీడీవో డి.వీరయ్య, ఎంపీపీ డి సంతోష రూప వాణి, జెడ్పిటిసి మేకతోటి అరుణ, గాంధీ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మార్కెటింగ్ యార్డులో ఉన్నత శ్రేణి సెక్రటరీ ఎన్ శ్రీనివాసరావు (జెండా ఎగురవేయగా, యార్డు చైర్మన్ షేక్ బాజీ హమాలీలకు రెన్యువల్ చేసిన లైసెన్సులు అందజేశారు. స్థానిక బోస్ బొమ్మ సెంటర్ వద్ద బూస ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ట్రైనీ డిఎస్పి, ఇన్చార్జి ఎస్ఐ పి.గీతాకుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తుమ్మపూడి లోని మా ర్త కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో జెండా ఆవిష్కరించారు.

ప్రజాశక్తి-తాడికొండ

స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఫణీంద్ర బాబు జెండా ఆవిష్కరించారు. అంబేద్కర్, గాంధీ చిత్రపాటలకు పూలదండలు వేసి నివాళులర్పించారు.మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎండిఓ అత్తోట దీప్తి, బిఎస్ఎస్వి జూనియర్ డిగ్రీ కళాశాలలో,తాడికొండ పంచాయతి కార్యాలయం, పోలీస్‌స్టేషన్ లో ఆవిష్కరణ జరిగింది.

ప్రజాశక్తి-మేడికొండూరు

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మన్నవ స్వప్న రాజేష్, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ శ్రీనివాస శర్మ ,పోలీస్‌స్టేషన్‌లో సిఐ దార్ల జయరావు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో, నల్లపాడు రోడ్ లోని బాసర కాన్సెప్ట్ స్కూల్లో విద్యా సంస్థల చైర్మన్ ఎస్. మురళీ మోహన్‌రావు జెండా వందనం చేశారు.

కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ బదిలీ

ప్రజాశక్తి-తెనాలి

మున్సిపల్ కమిషనర్ ఎం జస్వంతరావు, అసిస్టెంట్ కమిషనర్ కె అనూష బదిలీ అయ్యారు. ఎన్నికల బదిలీలలో భాగంగా ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఉత్తర్వుల్ల ప్రకారం జస్వంతరావు ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ధర్మవరం మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న బదిలీపై రానున్నారు. అసిస్టెంట్ కమిషనర్ కె.అనూష చింతలపూడి నగర పంచాయతి కమిషనర్ గా బదిలీ అయ్యారు.



జి వి రాంప్రసాద్ కు ఉత్తమ తహశీల్దార్ అవార్డు

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి తహసిల్దార్ జిబి రాంప్రసాద్ కు రిపబ్లిక్ డే సందర్భంగా శుక్రవారం గుంటూరులో జిల్లా కలెక్టర్ వేణు గోపాల్ రెడ్డి చేతుల మీదుగా అవార్డును బహుకరించారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలకు గాను ఈ అవార్డును అందజేశారు. తహశ్శీల్దార్ జి వి రాంప్రసాద్ కరోనా సమయంలో కోవిడ్ 19 ఇన్సిడెంట్ కమాండర్ గా అదనపు బాధ్యతలు నిర్వహించారు.అంతే కాకుండా పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీలో భాగంగా సుమారు 30 వేల మంది కి పైగా ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తూ, పట్టాలపై సంతకాలు చేశారు. ఈ నేపథ్యంలో ప్రజల నుండి ప్రశంసలు అందుకున్నారు. దీంతో అయిన పేరును ఎంపిక చేసి రిపబ్లిక్ డే సందర్భంగా అవార్డును అందజేశారు. గణతంత్రదినోత్సవ వేడుకలలో భాగంగా మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ నుండి కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ కె.హేమమాలిని ఉత్తమ సేవలకు గాను కలెక్టర్ ఎం.వేణు గోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. మంగళగిరి పట్టణంలో గల విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ కి ఉత్తమ సేవా పురస్కారం కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. మంగళగిరిలోని ఇందిరానగర్ యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.అనూషకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రం అందజేశారు. జిల్లాలోని యూపిహెచ్సీలలో ఓపి సేవలలో యూపీహెచ్సీని ముందంజలో తీసుకొచ్చినందుకుగాను ప్రశంసా పత్రం దక్కింది.

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్: పొన్నూరు సబ్ రిజిస్టర్ గోవర్ధన్ చక్రవర్తికు ప్రశంసా పత్రం ను కలెక్టర్ అందజేశారు. **ప్రజాశక్తి-పెదనందిపాడు:** తమ విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పెదనందిపాడు మండల ఏఎస్ఐ ఎన్ శ్రీనివాసరావు, ఈవోపీఆర్డి ఎన్ సాయిలీలకు కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేశారు.



సుందర్ రావుకు సన్మానం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ఎల్ఐసి బ్రాంచ్ కార్యా లయంలో శుక్రవారం మేనేజర్ డి.శ్రీని వాస రావు ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి డిఎం క్లబ్ నెంబర్ డి సుందర్ రావు యాదవ్‌ను బ్రాంచ్ మేనేజర్, సిబ్బంది గోల్డ్ మెడల్, షీల్డ్ తో సత్కరించారు. కార్యక్రమంలో యూనియన్ లీడర్ రవీందర్ రెడ్డి, జె బిక్షారావ్, ఏ శ్రీనివాసరావు, మహేష్, ఉదయ్ కుమార్, చంద్రమౌళి పాల్గొన్నారు.

గుంటూరు నగరంలో పలు విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జతీయ జెండాలు ఎగురవేసి, వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

జిల్లాలో ఘనంగా గణతంత్రం


కెఎల్‌పిలో


సుమేధాలో



ఎసి కళాశాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు

జిఎంసి కార్యాలయంలో...

గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిఎంసి ప్రధాన కార్యాలయంలో, ఎన్.టి.ఆర్.మున్సిపల్ స్టేడియంలో నగర కమిషనర్ జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, ఎమ్మెల్యే ముస్తఫాతో కలిసి ఎన్.సి.సి. క్యాడెట్‌ల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఇటీవల జాతీయ స్థాయిలో స్వచ్ఛవాయు సర్వేక్షణ్, స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉత్తమ ర్యాంకు సాధించడంలో కీలకపాత్ర పోషించిన ప్రజారోగ్య, యుజిడి కార్మికులకు సన్మానం చేశారు .నగరంలో అభివృద్ధి పనులను కమిషనర్, మేయర్, ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం ప్రసంగించారు.కార్మికులకు ఉత్తమ సేవా పురస్కారాలు, జిఎంసి ఉద్యోగుల క్రీడాపోటీల విజేతలకు షీల్డ్‌లను అందించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.లక్ష్మీశివజ్యోతి, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, ఎస్ఈ సుందరరామిరెడ్డి, కార్పొరేటర్లు, విభాగ అధికారులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టు ఆవరణలో..

జిల్లా కోర్టు ప్రాంగణంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవిఎస్‌బిజి పార్థసారథి జాతీయ జెండా ఎగురవేశారు. బార్ అసోసియేషన్ కార్యాలయం వద్ద గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కెవికె.సురేష్ జాతీయ జెండా ఎగురవేశారు. న్యాయవాద గుమస్తాల సంఘం వద్ద, న్యాయశాఖ ఉద్యోగుల సంఘం కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణలు చేశారు.

ఏసీ కాలేజిలో...

స్థానిక ఆంధ్రా క్రిస్టియన్ కాలేజిలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ముఖ్య అతిథిగా, కళాశాల కరస్పాండెంట్ మోడరేటర్ బిషప్ రెవరెండ్ డాక్టర్ కెఎఫ్ పరదేశీబాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.మోజెస్ హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. ఎన్‌సిసి విద్యార్థుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జరిగిన సభలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాల గురించి వివరించారు. కార్యక్రమంలో కాలేజి బోర్డు ఛైర్మన్ డాక్టర్ ఎంఎస్ శ్రీధర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.కుసుమ కుమారి తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ కార్యాలయంలో..

జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జెడ్పీ సిఇఒ జె.మోహనరావు జాతీయ జెండా ఎగురవేశారు. జెడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో డిపిఒ శ్రీదేవి, అకౌంట్స్ ఆఫీసర్ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయంలో..

స్థానిక అరండల్‌పేటలోని జిల్లా గ్రంథాలయంలో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్, గ్రంథాలయ సంస్థ ఇన్‌ఛార్జి ఛైర్మన్ జి.రాజకుమారి జెండా ఆవిష్కరించారు. ఉద్యోగులు, పాఠకులను ఉద్దేశించి ఈ సందర్భంగా జేసీ ప్రసంగించారు. గ్రంథాలయాధికారి కె.ఝాన్సీరాణి, పెదకాకాని శాఖ గ్రంథాలయ గ్రేడ్-3 లైబ్రేరియన్ వి.విజయ్‌కుమార్ ఎంపిక అయినందుకు అభినందించారు.

చలపతి విద్యా సంస్థల్లో..

లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజిలో శుక్రవారం కళాశాల ఛైర్మన్ వైవి ఆంజనేయులు జాతీయ జెండా ఎగురవేసి, గాంధీజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సంక్రాంతి సంబరాల సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యం.చంద్రశేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చలమయ్య కాలేజీలో...

స్థానిక సంగడిగుంటలోని చలమయ్య డిగ్రీ కాలేజిలో నిర్వహించిన రిప్లక్‌డే వేడుకల్లో బాపూజీ కమిటీ అధ్యక్షులు సాధు శివశంకర్ జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. బాపూజి కమిటీ కార్యదర్శి కె.రామకృష్ణప్రభు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పి.రాఘవరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్‌లో..

స్థానిక గోరంట్లలోని సెయింట ఆన్స్ మహిళా కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మరియు కరస్పాండెంట్ రెవరెండ్ డాక్టర్ సి ఫాతిమారాణి ప్రసంగించారు. విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆటలపోటీల విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.


చలపతిలో గాంధీజీ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న వైవి ఆంజనేయులు


కోర్టు ఆవరణలో


జిల్లా గ్రంథాలయంలో


గీతాంజలిలో


జిఎంసిలో


రైల్వేలో

కెఎల్‌పి స్కూల్లో..

స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి పబ్లిక్ స్కూల్లో నిర్వహించిన వేడుకల్లో పాఠశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ వై.రథినీచౌదరి, ఏఓ కె.వెంకట్రావు, మేనేజ్‌మెంట్ సభ్యులు రత్నగిరిబాబు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు.


విజ్ఞాన్‌లో

ఆర్‌విఆర్‌లో...

ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకలలో చేబ్రోలు తహసీల్దార్ వెంకట గోపాలకష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జండా ఎగురవేసి, గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్‌సిసి క్యాంపు విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ విద్యార్థులకు సందేశం ఇచ్చారు. కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకష్ణ, ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, చిప్స్ కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ చేబ్రోలు నాగమల్లేశ్వర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భాష్యం విద్యాసంస్థల్లో..

నగరంలోని భాష్యం విద్యా సంస్థల్లో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక చంద్రమౌళినగర్‌లోని భాష్యం మెయిన్ క్యాంపస్‌లో జరిగిన రిపబ్లిక్‌డే వేడుకల్లో భాష్యం ఛైర్మన్ రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థులు కనువిందు చేశారు. కార్యక్రమంలో బిఎస్‌ఎన్‌ఎల్ మాజీ ఉద్యోగి చారి, జెడ్‌ఈఓలు, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజ్ఞాన్ యూనివర్సిటీలో..

వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో గణతంత్ర దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు యుద్ధాల్లో వీర మరణం పొందిన సైనికులకు నివాళిగా ఏర్పాటు చేసిన అమర్ జవాన్ స్థూపానికి నివాళులర్పించి జ్యోతి వెలిగించారు. విద్యార్థులు 100 అడుగుల జాతీయ జెండాతో నిర్వహించిన ర్యాలీ, ఎన్‌సీసీ పరేడ్ ఎంతో ఆకర్షించాయి. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ ప్రసంగించారు.కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గీతాంజలి హైస్కూల్‌లో..

స్థానిక రామిరెడ్డి నగర్, ఏటి అగ్రహారం గీతాంజలి హైస్కూలులో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ షేక్ హుస్సేన్ మాస్టారు జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం షేక్ షాంషాద్‌భాను పాల్గొన్నారు.

సుమేధా హైస్కూల్లో..

స్థానిక ఎన్‌జిజిఒ కాలనీలోని సుమేధా హైస్కూల్లో నిర్వహించిన వేడుకలకు ప్రముఖ సైకాలజిస్ట్ మురుగుడు శ్రీమరి, లీడ్ కరికులమ్ ఎపి కోఆర్డినేటర్ బి.వి.సుధాకర్, పాల్గొని జెండా వందనం చేశారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, పిరమిడ్స్, డ్యాన్సులతో ఆకట్టుకున్నారు. ఈ ఏడాది చదువులో ప్రతిభ చూపిన విద్యార్థులకు అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


భాష్యంలో


సెయింట్ ఆన్స్‌లో


చిప్స్‌లో


ఆర్‌విఆర్‌లో

రైల్వే స్టేడియంలో..

రైల్వే గుంటూరు డివిజన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం స్థానిక నల్లపాడులోని రైల్వే స్టేడియం గ్రౌండ్స్‌లో ఘనంగా నర్విహించారు. డిఆర్‌ఎం ఎం.రామకృష్ణ జాతీయ జెండా ఎగురవేసి, రైల్వే ప్రొటక్షన్ ఫోర్స్, స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు నుండి గౌరవ వందనం స్వీకంచారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, శునకాల ప్రదర్శన జరిగాయి. కార్యక్రమంలో అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ ఆర్.శ్రీనివాస్, అసిస్టెంట్ డివిజనల్ రైల్వే మేనేజర్ కె.సైమన్, సౌత్ సెంట్రల్ రైల్వే ఉమెన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సభ్యులు అఖిల, డాక్టర్ రేచల్ సింధూర తదితరులు పాల్గొన్నారు. అనంతరం గుంటూరులోని రైల్వే ఆసుపత్రిలో నూతనంగా డెంటల్ యూనిట్ అఖిల, డాక్టర్ రేచల్ సింధూర ప్రారంభించారు.

చిప్స్ కాలేజీలో...

చిప్స్ కాలేజిలో నిర్వహించిన రిపబ్లిక్‌డే వేడుకలలో చేబ్రోలు తహశీల్దారు కోటమరాజు వెంకటగోపాలకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో సెక్రెటరీ, కరస్పాండెంట్ డాక్టర్ సి.ఎన్.శ్రీనివాస్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధర హాజరయ్యారు.


జడ్పీలో